


# మాలతి తండ్రి

రైలు స్నేహితమనేది పాఠకులకి విదితమే. "విమాన స్నేహితులు" అనే క్రొత్త పదాన్ని కూడా దయచేసి దానితో బాటు చేర్చుకోవాలి.

శ్రీ కె. ఆర్. రంగభాష్యానికి, నాకూ పూర్వమే పరిచయమున్నానూ, విమాన ప్రయాణ మప్పుడే మాకు స్నేహం ఏర్పడింది. శీఘ్రంలోనే ఆ స్నేహం ముదిరి బలపడింది.

ఒకసారి క్రొత్త ఢిల్లీకి విమానయాత్ర చేసి నప్పుడు నాకు ప్రక్కన రంగభాష్యం కూర్చు న్నాడు. విమానంలో ఒక ప్రక్క ఆసనంలో నేను ఉన్నాను. నా ప్రక్కనే విమానంయొక్క చిన్న అద్దాల కిటికీ ఉన్నది. రంగభాష్యం నాకు ఆ ప్రక్కగా ఉన్నందువలన, అస్తమానం మెడని త్రిప్పి, ముఖాన్ని చాచి, ఆ చిన్న అద్దాల కిటికీగుండా క్రిందకి చూడ యత్నించసాగాడు. క్రిందది ఏదీ అధికంగా అతని వలన చూడ్డానికి సాధ్యం కాలేదు. ఇది రంగభాష్యం యొక్క ముఖంలో స్పష్టంగా ద్యోతకమయింది.

"కావలంటే మనం స్థలాలు మార్చుకుని కూర్చుందామా? ఈ కిటికీ ప్రక్కకి మీరు వస్తారా" అన్నాను.

అది అతని చెవిన బడలేదు కామోలు! కానీ, నాతో మాట్లాడ్డానికి ఆ సందర్భాన్ని వాడుకొని, "తర్వాత ఆగేస్థలం నాగపూరేకదూ!" అని ప్రశ్నించాడు.

నేను తల ఆడించాను.

"నాగపూరు అయిఉండదు. మధ్యలో సికింద్రాబాదు ఒకటి ఉందిగా" అతనే తిరిగి అన్నాడు.

"అవును; సికింద్రాబాదు ఒకటి మధ్యలో దాపరిస్తుంది" అని నేను అన్నాను.

"మీరు ఢిల్లీకే వెళ్తున్నారా?" అని రంగభాష్యం ప్రశ్నించాడు. తిరిగి తల ఆడించాను.

"నేనూ ఢిల్లీకే వెళ్తున్నాను. ఆకాశ విమానంలో మీకు ఇదే మొదటిసారి ప్రయాణమేమిటి?"

ఇదెక్కడి గోలరా అని అనుకున్నాను. ఈ అధిక ప్రసంగి అడిగే ప్రశ్న లన్నింటికీ జవాబు ఎవరివ్వ గలరు? ఈసారి విమానం దిగి ఎక్కేటప్పుడు స్థలం మార్చికూర్చోవలసిందే. చెవులో దూది క్రుక్కుకుని ఇతనితో ఎవరు అరవగలరు?

ఇలా నేను అనుకుంటుండగానే విమాన ఉపచారిణి రమణి అక్కడకు వచ్చింది. చేతిలోని పిప్పరమెంటు పెట్టెని సాచి, "స్వీట్సు కావాలా? కాఫీయేనా, టీయేనా కావాలా?" అని అడిగింది. రంగభాష్యం ఆమె ముఖాన్ని తేరిపారజూచాడు. అతని ముఖం ఆముదం త్రాగినవాడి ముఖంలా మారింది.

నేను ఆ వనితమీద జాలి తలచి, ఒక పిప్పర మెంటు తీసుకున్నాను.

"నోట్లో ఏదేనా పెట్టుకోవడం మంచిది. విమాన ప్రయాణ మప్పుడు నోట్లో ఉమ్మిని మ్రింగుతూనే ఉండాలి. లేకపోతే చెవునొప్పి వస్తుంది" అని నాకు తెలిసినదాన్ని చెప్పాను.

"ఉండొచ్చు. కానీ, దీని దగ్గరనుండి తీసుకోవడం నాకు ఇష్టంలేదు. ఇలాంటి ఆడవారిని ఎందుకని 'ఏర్ హోస్టెస్'గా నియమిస్తారో కదా!" అన్నాడు రంగభాష్యం. సికింద్రాబాదులో దిగి, మేం కాఫీ త్రాగే చోట్లో కూడా అతను తిరిగి "ఏర్ హోస్టెస్" మాట ఎత్తాడు.


"పాశ్చాత్య దేశపువారిని ఇందులో కూడా అనుకరించాలా?" అని ప్రశ్నించాడు.

"అలా అనకూడదు. ఆస్పత్రులలో ఎక్కువగా ఆడనర్సులేకదా ఉంటారు. ఎందుచేత? చికిత్స, శుశ్రూష, ఉపచారం — వీటన్నింటికీ ఆడువారే తగినవారు. అందుకనే ఇలాంటి ఉపచారణ ఉద్యోగాలన్నింటికీ స్త్రీలనే నియమిస్తున్నారు" అని నేను అన్నాను.

"అదేమీకాదు. పురుషుల్ని నియమిస్తే ఏం కొరత వస్తుంది? ఈ పిప్పరమెంటు పురుషులు ఇవ్వనంటారా? ఈ పనికి స్త్రీలని నియమిస్తే అధికంగా ప్రయాణీకులు వస్తారని ఉద్దేశం" అని నొక్కి నొక్కి చెప్పాడు రంగభాష్యం

"ఛ ఛ! ఇవేం మాటలు? దేశం స్వాతంత్రం సంపాదించుకున్నది. 'స్త్రీలందరు పురుషులతో సమానంగా జీవించాలి' అనీ మన నాయకులందరు చెప్పుతున్నారు. నువ్వింత కర్ణాటకంగా మాట్లాడుతున్నావేం" అని చెప్పాను.

"సమానత్వంలో కూడా ఒక హద్దు




ఉండాలి ఆంగ్లోఇండియను స్త్రీలు ఇలాంటి పనులకు రావచ్చు మన హిందూ జాతి స్త్రీలకి ఇలాంటివన్నీ లాభంలేదు" అన్నాడు రంగభాష్యం

అతనే తిరిగి "అసలే విమాన ప్రమాదాలు అధికంగా ఉన్నాయి వీళ్ళు వేరే ప్రమాదాలను, విపత్తులను తెచ్చిపెడున్నారు" అన్నాడు

ఈ సంభాషణని పొడిగించటానికి నేను ఇష్టపడలేదు అయినా అతని మనస్సులో ఏదో విధమయిన ఆత్రం ఉందనిమాత్రం తెలిసింది అది ఏమిటో తెలుసుకోవాలి అని లేశంగా కుతూహలం జన్మించింది నాగపూరులో ప్రొద్దున్న ఫలహారానికని విమానం దిగినప్పుడు దాన్ని గురించిన కొన్ని వివరాల్ని నేను తెలుసుకొనగలిగాను

## 2

నాగపూరు విమాన నిలయంలో మేం కూర్చుని, విమాన కంపెనీవారిచ్చిన ఉదయ ఫలహారాన్ని తింటున్నాము రంగభాష్యం కూర్చున్న మేజాదగ్గర కావలనే కూర్చోక వేరే మేజాని వెదకి పట్టుకుని కూర్చున్నాను కానీ, నిముష నిముషానికీ నా ధ్యానమాత్రం అతనిమీదికే పరిగెట్టుతూంది

అంతవరకు విసుగు, అలసట నిలయంగా ఉండే రంగభాష్యం ముఖంలో హఠాత్తుగా ఒక వికాసము, ఒక ఆత్రత ఏర్పడడం చూచాను

వేరొక విమాన రమణి ఆ సమయంలో నిలయంలోని గదిలోకి వచ్చింది. ఆమె తనతోబాటే వచ్చిన పైలట్‌లతో ఒక మేజాదగ్గర కూర్చొని ఫలహారం చేయ నారంభించింది ఆమె రాకని చూడ్డంతోనే రంగభాష్యం ముఖం విప్పారింది క్రొత్తగా వచ్చిన విమాన రమణి (ఏర్‌హోస్టెస్) కథా నాయికల తరగతికి చెందినది కవులు పూర్ణచంద్రుని వర్ణిస్తారే, అలాంటి గుండ్రటి ప్రకాశవంతమైన ముఖం, పారిజాత పుష్పచ్ఛాయ, నల్లని పెద్ద కన్నులు, ఆ కన్నుల యొక్క రెప్పలు అప్పుడప్పుడు పట్టుపురుగు రెక్కల్లాగా మూసుకుని మూసుకుని తెరుస్తున్నాయి. ఆమె కన్నులయొక్క వాలే చూపులు అక్కడ ఇక్కడా "కురు కురు" యని పయనిస్తున్నాయి ఆమె జుట్టుని మెడదాకా వ్రాలేటట్లు పైకితీసి కట్టుకున్నందున ఆమెయొక్క ముఖానికి అది ఒక ప్రత్యేక శోభ నిచ్చింది

ఆ స్త్రీ గదిలోకి వచ్చినప్పటినుంచి రంగభాష్యం ఆమెనే గమనిస్తున్నట్లు నేను కనుక్కున్నాను మిగతావారు ఏమైనా అనుకుంటారేమోనన్న భయం కూడా లేకుండా సిగ్గుపడకుండా ప్రగుడ్లప్పగించి రంగభాష్యం చూడసాగాడు ఆ విమాన రమణి ఫలహారం చేస్తూండగా యధాలాపంగా ఆమె చూపులు రంగభాష్యం మేజామీద నిలిచాయి. రంగభాష్యాన్ని చూడగానే ఆమె ముఖంలో ఒక చిన్న చిరునగవు ఒలికింది

రంగభాష్యం కూడా తిరిగి చిరునవ్వు నవ్వాడు. అతని నవ్వులో ఏదో విధమైన అవివేకం ప్రతిఫలించింది. అయినానూ ఈ సంఘటనవలన వారిద్దరూ పూర్వమే పరిచయస్థులనిమాత్రం వూహించుకున్నాను. విమాన రమణిలవల్ల ఏర్పడే విపత్తుల గురించి రంగభాష్యం చెప్పనారంభించటంలో ఏదో ఒక రసవత్తరమైన సంభవం ఉండిఉండాలి! దాన్ని తెలుసుకోవలసిందే!

విమానములు బయలుదేరేవేళ అయిందని లౌడ్‌స్పీకర్ యొక్క రాక్షస కంఠం హెచ్చరించింది క్రొత్తగా వచ్చిన విమాన రమణి లేచింది. రంగభాష్యం అది చూసి గబగబా నడిచివెళ్ళి, ఆమె ప్రక్కనే నిలుచున్నాడు

"మీరు ఇవాళ ఢిల్లీ విమానంలో రావడంలేదా?" అని అడిగాడు.

31 – పేజీ చూడండి

తప్పుకోవగలుగుతారు ఆదాయం బాగుంటుంది ప్రతి విషయంలోను మీకు శ్రమ లేకుండా సహాయపడగల మనుష్యులు లభిస్తారు కీర్తి లభిస్తుంది ఆరోగ్యము, మనశ్శాంతి బాగుంటవి ఈ సమయంలో ధనవ్యయం బాగానే అవుతుంది తలపెట్టిన పనులకు ఎక్కడ ఆటకం వస్తుందోననే ఆందోళన కలుగుతుంది కాని, దైవానుగ్రహంవల్ల మెల్లగా దాటుకోగలుగుతారు వృత్తి, ఉద్యోగాలలో మీ శక్తి సామర్థ్యములు పెరుగుతవి కుటుంబ విషయాలలో మీ మాటకు విలువ లభిస్తుంది ధర్మ కార్యాల నిమిత్తం ఖర్చులు ఎక్కువ విలువగల వస్తువులు కొంటారు ప్రతి విషయము శ్రద్ధగా విచారించవలయుననే ఆసక్తి తగ్గుతుంది 26, 27 తేదులలో అనుకూల వార్తలు, శత్రుజయం

* * *

## ధనుస్సు

**(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)**

ప్రస్తుతం ధన సహాయంకన్నా మనుష్య సహాయం, ఆదరణ అవసరం వృత్తి, వ్యాపారాలలో అప్పుడప్పుడు వచ్చే మార్పులు మీ శక్తిని పరీక్షిస్తున్నట్లుగా తోస్తవి ఆచరణ సాధ్యంకాని సలహాల వల్ల ఇబ్బంది పడవలసి వస్తుంది కుటుంబంలోని వారి ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి సాధ్యమైనంతవరకు ఇతరుల పొగడ్తలను లెక్కచేయకుండా చేతిలోని ధనాన్ని జాగ్రత్త పరచుకొనటం అవసరం విశేష, మానసిక శ్రమవల్ల అసౌఖ్యం కలుగుతుంది ముందుగా వాగ్దానాలు చేయవద్దు అన్ని విధాలా జాగ్రత్తగా ఉండండి సాహస కార్యాలజోలికి పోవద్దు వారాంతంలో మీ మనస్సు కొంతవరకు తేటపడగల అవకాశాలున్నవి నిదానంగా ఆలోచించటానికి, అనుకూలమైన ఒక మార్గాన్ని అనుసరించటానికి అవకాశం లభిస్తుంది

* * *

## మకరం

**(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)**

వృత్తి, వ్యాపారాలలో అవకాశం కలసిరాలేదనే ఆదుర్దా మొదట కలుగుతుంది తీరా కలిసివచ్చే సమయానికి సమర్థించుకొనలేక చిక్కుపడతారు ఫలితం తక్కువ మనో నిబ్బరం అవసరం అప్రయత్నంగా అనుకూలించే పనులలో గౌరవము, ధనాదాయం కూడా బాగుంటవి కుటుంబంలో కార్యభారము, ఖర్చుల భారము కూడా పెరుగుతవి బంధువులవద్దనుంచి శుభ సంతోష వార్తలు తెలుస్తవి అధికారులతో పేచీలు రాకుండా చూచుకొనండి ధన వ్యయం అయేటట్లు కనుపించినా వ్యవహారాలను ఆరంభంలోనే త్రుంచి వేయటానికి ప్రయత్నించండి పైత్య, వాయు, ప్రకోపాలవల్ల అనారోగ్య సూచనలు కనుపిస్తవి సూర్యగ్రహ జపం, స్తోత్ర పారాయణం జరుపుకొనటంవల్ల ఆరోగ్యం, ఆత్మశక్తి పొందగలరు 20 నుంచి శుభ సూచనలు కనుపించును

* * *

## కుంభం

**(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా)**

త్రిప్పట, దేహ శ్రమతో కూడిన కార్యక్రమాలు కాని, ఒడిదుడుకులుకాని లేకుండా చాలా ప్రశాంతంగా జరుపుకొనగలుగుతారు ఆదాయాన్ని ఎదురుచూడకుండా పదిమందిలో పేరుకోసము, సుఖ సంతోషాల నిమిత్తము చేయు పనులే అధికంగా ఉంటవి. మిమ్మలను గురించి ఈర్ష్యతో మాట్లాడుకొనే మనుష్యులు ఉంటారు పెద్దమనుష్యుల స్నేహం సంబంధాలు కలిపే అవకాశాలున్నవి అనేక వ్యవహారాలలో పదిమందిని మీ మార్గానికి తీసుకొనిరాగలుగుతారు ఖర్చులు మీ తాహతును మించకుండా ముందు జాగ్రత్త అవసరం తలవని తలంపుగా దేహబాధలు కలుగుతవి రాజకీయాలలో కార్యసిద్ధి, పదిమందియొక్క మెప్పుదల పొందగలుగుతారు 29, 30 తేదులలో ధనప్రాప్తి, దైవ కార్యాలు

* * *

## మీనం

**(పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి)**

గ్రహస్థితి అనుకూలంగా ఉంది వృత్తి వ్యాపారాలలో ప్రయోజనకరమైన మార్గంలో పోగలుగుతారు విలువగల వస్తువులమీద ధనం వినియోగిస్తారు సంతోషవార్తలు తెలుస్తవి నౌకరుల మీద ఆధారపడిన పనులలో కలహాలకు అవకాశం ఉంటుంది ప్రయాణాలు సంతోషంగా నెరవేరుతవి ఒక సమయంలో అధికంగా ఆదాయం కనుపించినా, మరొక సమయంలో అసంతృప్తి పడటం జరుగుతూ ఉంటుంది తరచు అధికారులను, పెద్దమనుష్యులను కలుసుకొంటారు అకస్మాత్తుగా కార్యభారం పెరగటంవల్ల మొదట కలవరపాటు కలుగుతుంది కాని, సులభంగా సమర్థించుకుంటారు వినోద సంబంధమైన ఖర్చు లెక్కువ 25, 26 తేదులలో వృధా వివాదాలు, స్వల్ప ఆదాయము ★

---

"లేదు నేను బొంబాయికి వెళ్తున్నాను విమానంలో ఎక్కితే మీకు ఇంకా తల తిరిగి మైకం వస్తూందా?" అని అడిగిందా రమణి

రంగభాష్యం సన్నగా నవ్వేస, "అది మీకు ఇంకా జ్ఞాపకం ఉందే! చాలా సంతోషం!" అని చెప్పాడు

వారిద్దరూ నడుస్తూ, మాట్లాడుతూ ఉన్నందువలన, ఆ తర్వాత మాట్లాడిన మాటలు నా చెవిన సరిగ్గా పడలేదు

ఆ స్త్రీ రంగభాష్యందగ్గర సెలవు తీసుకుని బొంబాయి విమానంకేసి వెళ్ళింది రంగభాష్యం ఆ చోట్లోనే నిలుచుండిపోయాడు నేను అతని దగ్గరగావెళ్ళి, "మన విమానం బయల్దేరబోతూంది" అన్నాను

"మనం కూడా వెళ్ళాల్సిందే!" అన్నాడు రంగభాష్యం

"ఒకవేళ మీరు ఆ విమాన మేనకతోటి బొంబాయికే వెళ్ళిపోతారేమోనని అనుకున్నాను" అని అతన్ని వేళాకోళం చేశాను

రంగభాష్యం దానికోసరం కోపం తెచ్చుకోలేదు

"వెళ్ళటానికి నాకు సమ్మతమేను కాని, టిక్కెట్టుని వేరేదారికి మార్చి ఇవ్వరుకదా!" అన్నాడు

విమానంలోకి ఎక్కాము రంగభాష్యం ఏదేదో మనోరాజ్యాలలోనూ, పగటి కలలలోనూ మునిగి ఉన్నాడన్నది స్పష్టంగా తెలిసింది మా విమానంలోని "ఏర్‌హొస్టెస్" తీసుకువచ్చి చాచిన పిప్పెరమెంటుకూడా సంశయించకుండా తీసుకున్నాడు

గ్వాలియర్ విమాన నిలయంలో విమానం

# మాలతి తండ్రి

29 వ పేజీ తరువాయి

ఆగగానే, అలవాటు ప్రకారం ఫలహారం చేయటానికి భోంచేసేచోటుకి వెళ్ళాం అతని ప్రక్కన నేను గానేపోయి కూర్చున్నాను మెల్లిగా అతనితో మాట్లాడం ప్రారంభించాను నిజజీవితంలోంచి ఏదైనా కథదొరికే సందర్భం దొరికితే, దాని అలక్ష్యంగా వదిలేయకూడదుకదా ?

"ఆ అమ్మాయిని మీకుముందే తెలుసునా ?" అని అడిగాను

"మీరేం తప్పుగా అనుకోవటం లేదంటే చెప్పుతాను నాకు ఎవరితోనైనాను చెప్పి ఆలోచన అడగాలని తోస్తుంది" అన్నాడు రంగభాష్యం

"ఏమీ తప్పు అయిన కార్యం కాకపోతే నేను తప్పుగా దాన్నిగురించి అనుకోను మిగతావారికి యోచన చెప్పటానికి నేను ఎప్పుడు తయారే" అన్నాను నేను

మెల్లమెల్లగా అతను విషయాన్ని చెప్పాడు అదేం ప్రమాదమైన విషయంగా నాకు తోచలేదు కాని అతడు ప్రపంచంలో దీనికంటే ముఖ్యమయిన విషయం వేరే ఏది ఉండదన్నట్లు న్నాడని తోచింది

రంగభాష్యం పోయిన నెలలో ఒకసారి ఢిల్లీకి వచ్చి, తిరిగి వెళ్ళేటప్పుడు ఢిల్లీ విమాన నిలయంలో చెన్నపట్టణానికి బయలుదేరే విమానంలో ఎక్కడానికి వెళ్ళాడుట చిన్న నిచ్చెనలాంటి మెట్ల మీదనుంచే విమానంలోకి ఎక్కవలసి వస్తుంది రంగభాష్యం ఆ మెట్లమీదనుంచి ఎక్కి ఒక కాలు విమానంలో పెట్టినప్పుడు సరిగ్గా వేయనందున తడబడి పడబోయాడుట అప్పుడు అక్కడే నిలుచున్న విమాన రమణి చటుక్కున అతని చేతిని పట్టుకుని నిదానపరచి విమానంలోకి ఎక్కించిందిట సంప్రదాయం ప్రకారం ఆమెకు "థాంక్సు" చెప్పాడుట

"పడిపోబోయారే ? తల గిర్రుమని తిరిగిందా?" అని ఆ అమ్మాయి తన భాషలోనే అడగడంతోటి, ఇతనికి ఒకే ఆశ్చర్యం సంతోషంగాను వుండింది ఏమీ బదులు చెప్పడానికి తోచక విమానంలోనికి వెళ్ళి స్థలం చూసుకుని కూర్చున్నాడు తిరిగి ఆమె చేతిలో ఎప్పెరమెంటు పెట్టెతో వచ్చినప్పుడు,

"అప్పుడు ఒకప్రశ్న అడిగారే ! దానికి నేను జవాబుచెప్పనా ?" అన్నాడు రంగభాష్యం

"ఏంప్రశ్న అడిగాను ?" అంది ఆ అమ్మాయి

"తల గిర్రుమని తిరిగిందా అని అడిగారు ఈ ప్రపంచపు మనిషికి ముందర, హఠాత్తుగా దేవలోకపు మేనకవచ్చి నిలుచుంటే, తల గిర్రుమని తిరిగి మైకం రాకుండా ఎలా ఉంటుంది" అన్నాడు.

ఆ మేనక చిరునవ్వునవ్వి అవతలకి వెళ్ళిపోయింది. రంగభాష్యమూ తనకింత ధైర్యం ఎలా వచ్చింది ? అని ఆశ్చర్యపడుతూ వున్నాడు

**తర్వాతి ఆగస్టులంలో విమానం దిగినప్పుడు** ఆ విమాన రమణి ఇతన్ని వెదుక్కుంటూ వచ్చి.

"నా దగ్గర మాట్లాడినట్లే వేరే ఎవరిదగ్గరా మాట్లాడకండి. చెంపమీద దెబ్బపడుతుంది" అంది.

"దాన్ని గురించి భయమేంలేదు. వేరే ఎవరి దగ్గర నేనలాగ మాట్లాడగలను ?" అన్నాడు రంగ భాష్యం.

ఈ విధంగా వారిద్దరికీ ఏర్పడ్డ పరిచయం, పత్రిక సీరియల్‌లాగా, మద్రాసు చేరేవరకు సాగింది. చెన్నపట్టణంలో విడిచి వెళ్ళవలసిన సమయం వచ్చినప్పుడు, ఆ విమానసేవిక విలాసం తెలుసు కోవాలని రంగభాష్యం సాధ్యమయినంతవరకు ప్రయత్నించాడు. కానీ ఫలించలేదు.

"దైవేచ్ఛ ఉంటే తిరిగి ఎప్పుడైనా మనం కలుసుకుంటాం" అన్నది విమానసేవిక.

"అలాగని దేవునికే నేను వదిలి వేయదలుచుకో లేదు. నేనూ కొంచెం ప్రయత్నిద్దామని ఉద్దేశం" అన్నాడు రంగభాష్యం.

మొదట్లో విమాన ప్రయాణంలో ఇది ఒక విచిత్రమైన అనుభవం అని మాత్రం రంగభాష్యం అనుకున్నాడు. కాని ఆ విచిత్ర అనుభవం అతని హృదయంలోకి పోయి నాటుకుపోయిందని పోగా పోగా తెలిసింది. ఆ అనుభవాన్ని అతను మరువ దలుచుకోలేదు. ఆ అమ్మాయిని మరువనేరక పోయాడు. దగ్గర దగ్గర పిచ్చిలాగానే అయిపోయింది.

అందువలననే తిరిగి ఢిల్లీకి వెళ్ళే సందర్భం కోసం ఎదురుచూస్తున్నాడు. కానీ తనెక్కిన విమానంలో ఆ విమానసేవిక కనబడకపోవటంతో నిరుత్సాహం, కోపంవచ్చింది. నాగపూరులో ఆమెని చూసినతర్వాతనే అతనికి తిరిగి ఉత్సాహం ఏర్పడింది.

## 4

క్రొత్తఢిల్లీలో నేను దిగినచోటు రంగభాష్యం అడిగి తెలుసుకున్నాడు. నాల్గురోజులయ్యాక నన్ను చూట్టానికి ఒకరోజు వచ్చాడు. వచ్చేటప్పుడే కుతూహలంతో తాండవమాడుతూ ఆడుతూ వచ్చాడు.

"రంగభాష్యం, ఎందుకింత కుతూహలం !" అని అడిగాను.

"ఆమెని నేను తిరిగి కలుసుకున్నాను" అన్నాడు.

"ఆమెని అంటే ఎవరిని ?"

"ప్రపంచంలోనే నాకు ఇప్పుడు ఒకే 'ఆమె' ఉంది. వేరే ఎవ్వరై ఉంటుంది ?"

"ఆ విమాన సేవికని గురించి చెప్పుతున్నావా"

"అవును, ఆమె పేరు సేవికకాదు. మాలతి ! అన్నాడు

ఆమెని ఎక్కడ చూశావు ?"

"నేను దిగిన హోటలుకే నిన్న ఆమె కూడా వచ్చింది. ఒక ముఖ్యమయిన విషయం చెప్పింది"

"అదేం విషయం ? తనకి ఇంకా కల్యాణం అవలే దని చెప్పిందా" అన్నాను నేను

రంగభాష్యం కొంచెంసేపు తెరిచిన నోరు తెరిచి నట్లుగానే ఏమీ తోచక భ్రమించిపోయి నిలుచు న్నాడు.

"ఏం! ఇలా భ్రమించిపోయావు! మూర్ఛపోయి పడిపోకు! ఇక్కడ నేలమీద రత్నకంబళీ ఏనా లేదు" అన్నాను.

"ఆ ప్రశ్నని నే నామెను అడగనేలేదు" అన్నాడు రంగభాష్యం.

# మాలతి తండ్రి

అది అడక్కుండా వేరే ఏం అడిగి ఏమి లాభం? సరి, పోనీయి. మరిచేతే ఏమిటా ముఖ్య మయిన సందేశం."

"మాలతి 'ఎర్‌హోస్టెస్' ఉద్యోగాన్ని వది లేస్తుందిట!"

"అయ్యొయ్యో! ఆమె ఎందువల్ల ఇలాంటి విపరీతమైన కార్యం చేస్తోంది?"

"నాలాగే అనేకమంది ఆమె దగ్గర, 'నిన్ను చూస్తూనే తల గిర్రుమని తిరిగి మైకం వస్తోంది!' అంటున్నారుట. అసలే విమాన ప్రమాదాలు ఎక్కు వవుతున్న స్థితిలో, తనవల్ల వేరే విపత్తులు రాకూ డదు అని ఉద్యోగానికి రాజీనామా చెయ్యబోతుం దట! పనిని వదిలిపెట్టి మద్రాసుకే వచ్చేస్తుందిట!" అన్నాడు.

"మద్రాసు కేదో దురదృష్టం పట్టింది" అన్నాను నేను.

"మద్రాసు నగరం మూడేళ్ళ ఇరవై యొక్క జన్మలాయి చేసిన తపఃఫలమని చెప్పండి!"

"ఆ మాజీ విమానసేవికమద్రాసు నగర వీధిలో వెళ్ళేటప్పుడల్లా ఎవరైనా తల గిర్రుమని తిరిగి

పబ్లిషర్ : ఈ పుస్తకం వెంటనే విమర్శించాలి.

విమర్శకుడు : చదవాలంటావా?

పబ్లిషర్ · అది మనవాడల్లుడిది అని జ్ఞాపకముంచుకో; చాలు.

విద్యారాణి (బెజవాడ)

పడిపోతూఉంటారో ఏమిటో? అందువల్ల అసలే గోతుల మయమయిన మద్రాసు నగర వీధులు ఇంకా మిట్టపల్లాలై పోతుందే అనే నా బెంగ!"

"అవును! మద్రాసు నగర వీధులు ఏవిధంగా పాడయితేమాత్రం మీకూ నాకూ ఎందుకు? ఈమె ఈ దరిద్రపు విమాన ఉద్యోగము వదిలేస్తోంది అన్నదే నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తోంది. పురుషుల తోటి సహవాసమే ఆమెకు నచ్చలేదుట. పురుషుల మధ్యలో పని చేయటానికే ఏదోలా ఉందిట అందువల్లనే ఒక స్త్రీల కళాశాలలో ఉపాధ్యాయి నిగా అవాలని తీర్మానించుకుందిట. ఆ ఉద్యోగానికి అప్లికేషను వేసిందిట ఉపాధ్యాయిని ఉద్యోగం దొరకగానే మద్రాసుకు వచ్చేస్తుందిట!......ఇప్పు డేమి చెప్తారు?" అని ప్రశ్నించాడు.

"ఏమని చెప్పేది? ఆ స్త్రీల కళాశాలని దేవుడే కాపాడాలని ప్రార్థిస్తున్నాను" అన్నాను.

"ఆ స్త్రీల కళాశాల చేసిన పూజా ఫలమని చెప్పండి!"

**ఈ విధంగా మా సంభాషణ ఆరోజు** ముగిసింది. ఆ తర్వాత రంగభాష్యం ఢిల్లీలో నన్ను రెండు మూడుసార్లు కలుసుకున్నాడు. ఉత్సాహ సముద్రంలో మునిగి ఉన్నాడు. మాలతిని తిరిగిచూసి, ఆమెకి పెళ్ళికాలేదని నిర్ధారణ చేసుకున్నాడుట!

'నీ తలలో ఆలాగని విధివ్రాత వ్రాశాక ఆమెకు వేరే కళ్యాణం అయిఉంటుందా?" అన్నాను నేను.

రంగభాష్యంతో ఆవిధంగా తమాషాగా చెప్పానే గాని, నాకు అతనిమీదనూ, ఆ అమ్మాయి మీదను ఒక విధమైన అనుతాపం ఏర్పడింది. "నిజమైన ప్రేమికుల్ని ప్రపంచం అంతా ప్రేమిస్తుంది!" అని ఆంగ్లంలో ఒక సామెత ఉంది. సావిత్రి—సత్యవంతుడు, రోమియో—జూలియెట్, లైలా—మజ్నూ లలాంటి ప్రేమికులు ఈనాటికీ లోక ప్రజల ప్రేమకు పాత్రులై ఉన్నారుకదా? ఇద్దరు ఒకరిపై ఒకరు అనురాగం నిలిపి ఉంటే, దాన్ని చూడ్డంలోనే మనకు సంతోషం ఏర్పడుతుంది. రంగభాష్యాన్ని, ఆ విమాన రమణినీ తలుచుకున్నప్పుడు నా కలాగే సంతోషంగా ఉండేది.

"నిజమైన ప్రేమ బాట సరళంగా ఉండదు" అని ఆంగ్లభాషలో మరొక సామెత ఉంది. ఈ ప్రేమికుల విషయంలో అది నిజం కాకూడదే అన్న సందేహం ఎందుచేతనే నామనస్సులో జనించింది.

## 5

ఇప్పు డిప్పు డంతా దేశం పూర్తిగా స్త్రీ సంఘాలు ఏర్పడుతున్నాయి. "స్త్రీ సంఘాల్ని" నా స్నేహితుడు "స్త్రీ సంకటాలు" అని అనడం అలవాటు. వనితా సంఘాలు స్థాపించడమూ, సంఘసేవ చేయడమూ ఒక్కోసారి పురుషులకు సంకటం కల్పించేది నిజమేను. కానీ, పురుషుల సంఘాలు వలన స్త్రీ దైవములకు కొన్ని సమయాల్లో ఇబ్బంది కలిగిస్తోంది. కనుకనే సంఘాలవల్ల కలిగే పరస్పర ఇబ్బందులని తప్పించుకొన సాధ్యముకాదు.

ఒకరోజున స్త్రీ సేవా సంఘానికి చేరిన ఇద్దరు నారీమణులు నన్ను చూడ్డానికివచ్చి చీటీరాసి పంపారు. ఏదో సంఘసేవ సహాయార్థం నాటకం వేస్తున్నారనీ, దానికి టిక్కెట్లు అమ్మడానికి వచ్చారనీ తెలుసుకున్నాను. ఇలాగ టిక్కెట్టులు అమ్మడానికో, చందా లేక విరాళం వసూలు చేయడానికో ఎవరైనా వస్తే మనకి ఇరకాటమేకదా! అయినా కానీ, నారీమణులు ఇలాంటి సత్కార్యాలకివస్తే ఖరా ఖండిగా ఎలాగా నిరాకరించగలము? ఏదో ఒక టిక్కెట్టు కొనుక్కొని పంపేద్దామని అనుకొని వారిని రమ్మని చెప్పాను వచ్చిన ఇద్దరిలో ఒక స్త్రీని చూసేసరికి నేను నిశ్చేష్టుడ నైనాను. నా విమాన స్నేహితుడు రంగభాష్యం మనసు చూరగొన్న విమాన రమణి ఆమె.


"మిమ్మల్ని నేను ఎక్కడో చూసినట్లు జ్ఞాపకం ఉందే?" అని మాలతే మొదట్లో అడిగేసింది.

"అవును ఒకసారి విమాన ప్రయాణ మప్పుడు నాగపూరులో చూశాను" అన్నాను.

ఒకటికి రెండుగా టిక్కెట్లుకొని, మెల్లగా రంగభాష్యం గురించి ఎత్తాను

"మీరు విమాన ఉద్యోగం వదిలేస్తారని రంగ భాష్యం అప్పుడే చెప్పాడు" అన్నాను.

ఒక్క క్షణం ఏదో ఆలోచించి నన్ను చూసి,




# దేశదేశాల్లో వనస్పతి వాడబడుతోంది!

వనస్పతి మరియు అటువంటి జిడ్డుపదార్థములు ప్రపంచమంతటా — జీవన ప్రమాణములు ఉన్నత స్థాయిలోగల దేశములలోకూడా — వాడబడుతున్నాయి. డెన్మార్క్, హాలెండ్ మరియు అమెరికావంటి వెన్న సమృద్ధిగాగల దేశములలో కూడ ఈ జిడ్డు పదార్థములకు, పాలనుండి లభించే జిడ్డు పదార్థములకంటె ఎక్కువ గిరాకీ ఉంది.

**వనస్పతి మరియు అటువంటి జిడ్డు పదార్థములు ప్రపంచమంతటా వాడబడుతున్నాయి!**

వనస్పత తయారు మొదలవక ముందు ప్రపంచమంతటా పాల జిడ్డు పదార్థములు, జంతు క్రొవ్వు మరియు శాక నూనెలుమాత్రమే వంటకు వాడబడే జిడ్డు పదార్థములుగా ఉండేవి. జంతు క్రొవ్వు మరియు పాల జిడ్డు పదార్థములు కావలసినన్ని లభించేవికావు. నూనెలు, ద్రవరూపములో ఉండుటచే ఇబ్బందిగా ఉండడమే కాకుండా వాటిలో ఎన్నో మలిన పదార్థములు ఉండేవి. మరియు విటమినులు ఉండేవికావు. అందువలన తక్కువ ధరదైన, పోషకమైన, పేరుకొన్న వంటకువాడే జిడ్డు పదార్థమునకై ప్రపంచమంతటా పరిశోధనలు జరుపబడ్డాయి. వాటి ఫలితముగా కనుగొన బడ్డదే వనస్పతి!

శాక నూనెను శుద్ధీకరించి, వాసనతీసివేసి, హైడ్రోజెన్ చేర్చి మరియు దానికి విటమినులు చేర్చి, తయారు చేసినదే వనస్పతి శుద్ధీకరించుటవలన ముతక శాక నూనెలలో ఎల్లప్పుడూఉండే బంకమన్ను, దుమ్ము, 'ఫ్రీ ఫేటీ ఆసిడ్స్' మరియు రంగు తీసివేయబడతాయి. వాసనను పోగొట్టు పద్ధతివలన చెడ్డ వాసన మరియు చెడ్డ రుచి తీసివేయబడతాయి. హైడ్రోజెన్‌ను చేర్చుటద్వారా ద్రవ రూపములోనున్న నూనె పేర్కొంటుంది. మరియు ఎక్కువ కాలము పాడవకుండా ఉంటుంది. విటమినులను కలుపుటవలన వనస్పతి శాక నూనెల కంటే పోషణలో ఎక్కువ శ్రేష్ఠమైనదిగా, అతి శుద్ధమైన పాల జిడ్డు పదార్థములతో సరిసమానమైనదిగా అవుతుంది

వనస్పతి తక్కువ ధరదైన, పేరుకొన్న వంటకు వాడే జిడ్డు పదార్ధమేకాక, ఒక శ్రేష్ఠమైన ఆహార పదార్థము కూడా! సమ కొలతలలో తీసుకొంటే, గోధుమ లేక బియ్యముకంటె వనస్పతి $2\frac{1}{2}$ రెట్లు ఎక్కువ పోషణను ఇస్తుంది. ఇంకా, అది కార్ఖానాలో తయారైనపుడువలె శుద్ధముగా, తాజాగా, పోషకవంతముగా మీకు లభిస్తుంది. వనస్పతి ప్రతి గ్రాములో పెరుగుదలను కలిగించే చర్మము మరియు కంటికి రక్షణ కలిగించే విటమిను 'ఏ' పుష్కలముగా ఉంది.

ఇంకా వివరములకు ఈ ఎడ్రసుకు వ్రాయండి:

**ది వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా**
**ఇండియా హౌస్, ఫోర్ట్ స్ట్రీట్, బొంబాయి-1**

JWT-VMA-4087


# మాలతి తండ్రి

చిన్నగా నవ్వి, "అయినా ఈ నాటకానికి వస్తారు టిక్కెట్లు కొనుక్కున్నారు" అంది.

ఇంకా కొంచెం మాట్లాడి, ఏ నాటక సహాయార్థం మాలతి డొనేషన్ టిక్కెట్లు అమ్ముతోందో, ఆ నాటకంలో ఆమె వేషం వేసుకుని నటిస్తోంది, అని తెలుసుకున్నాను.

నేను ఎదురు చూసినట్లుగానే కొంచెం సేపటికల్లా రంగభాష్యం దగ్గరనుంచి టెలిఫోను వచ్చింది.

"సాయంకాలం ఒక అమెచ్యూర్ సహాయ నాటకానికి వెళ్దామనుకుంటున్నాను మీకూ చేర్చి టిక్కెట్లు కొన్నాను తప్పకుండా రావాలి" అని ఆతృతతో చెప్పాడు.

నాటకానికి ఇద్దరం వెళ్ళాము తలకి రెండేసి టిక్కెట్లు చొప్పున తీసుకువెళ్ళాం! అమెచ్యూర్లు వేసిన నాటకంగాచూస్తే అంత మోసంగా లేదు. బాగుందనే చెప్పొచ్చు. అయినా రంగభాష్యానికి ఎందుకో ఆ నాటకం నచ్చలేదని తెలిసింది.

"ఇదేం కథ? పోయి పోయి నాటకం వేయడానికి ఇలాంటి కథేనా దొరికింది? ప్రపంచంలో వేరే మంచి విషయమేలేదా?" అని సణుక్కుంటునే ఉన్నాడు

నా అభిప్రాయం ప్రకారం అదేమంత మోసమైన కథకాదు. పేదతనంవల్ల తప్పుచేసి, చెరసాలకేగిన ఒక ఖైదీ కథని మూలంగా పెట్టుకుని నాటకం వ్రాశారు. చెరలో ఆ ఖైదీ పడ్డ కష్టాలు, తప్పించుకొని పారిపోయాక పడ్డ బాధలు — ఇవే ముఖ్యమైన నాటక అంశాలు. ఎందుకని రంగభాష్యానికి ఈ విషయం అంతగా నచ్చలేదో అప్పుడు నాకు అర్థమవలేదు. కానీ కొంచెం కాలమయ్యాక దానికి కారణం తెలిసింది

నాటకం ముగియగానే, "పోదామా" అని తన్ని అడిగాను

"మాలతిని చూసి కొంచెం మాట్లాడేకనే వెళ్ళాలి. కథ బాగా లేకపోయినా ఆమె నటన అపూర్వంగా ఉంది" అన్నాడు రంగభాష్యం.

అలాగే సభికులు వెళ్ళేంతవరకు ఉండి, నాటక రంగస్థలంకి వెళ్ళి మాలతిని చూచాము. నాటకాన్ని గురించి నా అభివందనాలు తెలిపాక, రంగభాష్యం తన పొగడ్తలు ప్రారంభించాడు

"మీ నటన చాలా బాగుంది. అయినా నాటక కథ శుద్ధ అబద్ధం. మరోసారి మంచి విషయాన్ని గురించి కథ వ్రాసి, నాటకం వేయండి" అన్నాడు.

ఆ సమయంలో మేం ఇద్దరమే కాకుండా మూడో మనిషి ఒకడు అక్కడ నిలుచుని ఉన్నాడు. మాలతి అతన్ని చూపించి, "దయచేసి అతనిదగ్గర చెప్పండి. ఇతను వ్రాసిన నాటకమే అది. నేను కూడా నాటక విషయం బాగా లేదనీ చెప్పాను" అంది.

ఆ మనిషి "సభలో అందరికి కథ బాగా నచ్చింది. ఎక్కువగా సంతోషించి ఎన్నోసార్లు 'అప్లాస్' ఇచ్చారు! అధ్యక్షులు కూడా నాటక వస్తువుని శ్లాఘించారు. ఈయనకి మాత్రమే నచ్చలేదు. ఈయన ఏదో అపూర్వ పుట్టుక లాగుంది" అన్నాడు.

ఆ సమయం రంగభాష్యం ముఖం మారిన విధం చూసి నేను త్రుళ్ళాను. కానీ, మరుక్షణమే సమాధానపడి "సరి. మనం వెళ్దాం" అన్నాను. మాలతి దగ్గర అనుమతి తీసుకుని బయలుదేరాము. (సశేషం)



# మాలతి తంతి

తమిళ మూలం : శ్రీ కల్కి

అనువాదం : విశాఖ

(గత సంచిక తరువాయి)

ఆ తర్వాత కొంతకాలం రంగభాష్యం నన్ను అప్పు డప్పుడు కలుసుకుని మాట్లాడ్డానికి వస్తూ ఉండే ...డు. భూమిమీద పాదం మోపి అతను నడు ...స్తున్నట్టుగానే తోచలేదు. ఆనందసాగరంలో తేలు ...తున్నాడు. ఈ రోజుల్లో అతనికి దేన్ని చూసినా ...అందంగా కన్పడేది. ఆనందంగానే ఉండేది.

సీతాకోకచిలుక ఎగురుతుంటే చూస్తే 'శివంకీ! ...మేష్టారూ! ఆ సీతాకోకచిలుకని చూడండి! అది ...రంగు రెక్కల్ని కొట్టుకుంటూ ఎగరటం ఎంత ...అందంగా ఉంది'' అంటాడు.

కిటికీ గుండా ఆకాశాన్ని చూసి "ఆహా! ఆకాశంలో స్వచ్ఛమైన నీలంరంగు ఎంత అందంగా ఉందో కదా!" అంటాడు.

అదే ఆకాశంలో మేఘాలు ఉన్నప్పుడు,

"ఆహా! తెల్లదూది పింజల్లాగ ఈ మేఘాలు ఎంత అందంగా ఉన్నాయో కదా! దానిమీద సూర్య కాంతి పడి ఒకే బంగారుచ్ఛాయగా అయిపోతోంది చూశారా" అంటాడు.

"ఆహా! ఈ చల్లని పిల్లవాయువుకి ఇంత హాయి, సుఖం ఎలా వచ్చిందో కదా? 'మందమారుతం' అని పెద్దలు తెలియకుండానా చెప్పారు?" అంటాడు.

ఒక్కోసారి మనసు విప్పి ఇం... ...చెం మాట్లాడుతాడు.

"మేష్టారూ! ఈ వింతని గురించి మీరేమి టంటారు? నేను మాలతిని కలుసుకున్నది కొన్ని నెలలు ముందర మాత్రమే అని నావల్ల నమ్మ శక్యం గాకుండా ఉంది. ఎన్నో సంవత్సరాలుగా, ఎన్నో యుగ యుగాలుగా కలసి మెలసినట్టుగా ఉంది! అని ఒకసారి చెప్పాడు.

"ఆదంతా సరేనయ్యా! పెళ్లి భోజనం ఎప్పుడు పెడ్తావు చెప్పు! తేది నిశ్చయమయిందా చెప్పు?' అని ప్రశ్నించాను.

"తేదీ నిశ్చయమయితే మీకు తెలియకుండా ఎలా

40 వ పేజీ చూడండి

# శ్రీదేవి

రిగా సినిమాకి వెళ్లడం ఆయన కసలు నచ్చలేదు. శ్రీదేవి చెప్పిన మాటలూ, రామి చెప్పిన మాటలూ విని ఆయన, ఇందులో ఏదో తనకు తెలియని వ్యవహార ముందని గ్రహించారు. అయితే దీన్ని గురించి అనవసరంగా ఆయన పెద్ద గొడవ చెయ్యదల్చుకోలేదు. ఆయన కార్యవాదీ, అనుభవశాలీ. ప్రతివిషయానికీ, ఎంతవరకు అవసరమో అంతే ప్రాముఖ్యత నిస్తాడాయన. అందుకని ఈ విషయంలో ఆయన చేసిన దేమిటంటే, మర్నాడు ప్రొద్దున్న జయమ్మతో శ్రీదేవిని ఎక్కడికీ పంపవద్దనీ, సుభద్రమ్మ ఇంటికి కూడా వెళ్లనియ్యవద్దన్నారు.

అవాళ మధ్యాహ్నం శ్రీదేవి మామూలుగా జయమ్మ వద్దకువెళ్ళి తను సుభద్రమ్మ ఇంటికి వెళ్తానని చెప్పినప్పుడు జయమ్మ, "నిన్ను ఎక్కడికీ వెళ్లనియ్యవద్దన్నాడు మీ తాతయ్య. అందుకని ఎక్కడికీ వెళ్లకు" అని చెప్పేసరికి శ్రీదేవి నిర్ఘాంతపోయింది. ముందు కోపంగానూ, తరువాత బతిమాలుతూనూ, తరువాత కండ్లవెంబడి నీళ్లు కారుస్తూనూ—దీనంగానూ, తను ఒక్కసారివెళ్ళివస్తానని శ్రీదేవి అడిగింది. జయమ్మ ఒప్పుకోలేదు. శ్రీదేవి అడిగినకొద్దీ, ఆమె పట్టుదల హెచ్చింది. ఏమైనాసరే, పెళ్లయ్యేదాకా గుమ్మం కదలడానికి వీల్లేదంది. ఈ వయసులో పిల్లలు నలుగురిలో తిరిగితే ఎంతో అప్రతిష్ఠ అంది. ఇన్నాళ్లూ తను శ్రీదేవిని ఆమాత్రమైనా తిరగనియ్యడం తనదే పొరపాటంది. ఎలాగో శ్రీదేవి మెళ్లో మూడు ముళ్ళూ పడిపోతే తమ బాధ్యత తీరిపోతుందంది. చివరికి నిస్సహాయంగా శ్రీదేవి తన గదిలోకివెళ్లి, రోషంతో ఏడుస్తూ కూచుంది.

తను వేసుకున్న పథకమంతా తల్లక్రిందులైంది. తను ఇక వేణును చూడలేదు. అతనితో తను ఎక్కడికో వెళ్ళిపోదామని కనిన కలలన్నీ అసత్యమయ్యాయి. ఏం జరిగిందోగాని, ఒక్కసారిగా తన స్వేచ్ఛను లాక్కొని, ఆ ఇంట్లో బంధించేశారు. ఇన్నాళ్ళూ తను పుట్టి పెరిగిన ఇల్లే అదైనా, తన కిప్పుడు జైలులా కన్పిస్తోంది. ఒక్కసారిగా ఆమెకు ఆ ఇల్లు నరకప్రాయంగా తోచింది. పంజరంలో చిలకలా ఆమె బాధపడసాగింది.

తన జీవితపథాన్ని నిర్మించుకోవడానికి శాయశక్తులా కృషిచేసింది. కాని, తను ఎవరిని ప్రతిఘటిద్దామనుకుందో, ఎవరినుంచి దూరమౌదామనుకుందో, ఎవరిని అసహ్యించుకుంటుందో, వాళ్లు తన ఆశాలతను త్రుంచివేశారు. తాతయ్యా, అమ్మమ్మా, అమ్మా వీళ్లంతా రాక్షసులు! వారి నామె విపరీతంగా ద్వేషించింది. తిట్టుకుంది. తన చేతకానితనానికి జుట్టు పీక్కుంది. దేనితోనన్నా పొడుచుకు చద్దామనుకుంది. గోడకేసి తలకొట్టుకుందామనుకొంది. చివరికి వెక్కివెక్కి ఏడ్చింది. తలగడామీద మొహంపెట్టి, కన్నీటతో గలీబంతా తడిముద్ద చేసేసింది.

కొంతసేపు నిస్సహాయంగా ఏడ్చిన తరువాత ఆమెకు నీరసం వచ్చింది. కాని, హృదయం తేలికైంది. బుర్రలో ఏవో ఆలోచనలు వరిగెత్తసాగాయి. తాతయ్యా వాళ్లమీద పగ ఒక్కసారిగా విజృంభించింది. ఏమైనాసరే వీళ్లని ప్రతిఘటించి పగదీర్చుకోవాలి! వీళ్లకు నలుగురిలో అవమానం జరిగినాసరే! అప్పటికైనా తన తలితండ్రులకు బుద్ధొస్తుంది! పిల్లలు కూడా మనుషులేననీ, వాళ్లకూ కోరికలుంటాయనీ, స్వేచ్ఛా, ప్రేమా, ఆనందాలు వారికి కూడా వాంఛనీయాలేనని తెలియాలి. పెళ్లి! తనకు పెళ్లిచేసి, తన బాధ వదిలించుకోవాలని అనుకుంటున్నారు. ఆ ఇష్టంలేని పెళ్లి తనకెందుకూ? అంతకన్నా ఏ నూతిలోనైనా పడిచస్తే మంచిది. ఈ తన శరీరంమీద ఎవడో ఒక పశువు, సర్వహక్కులూ చెలాయిస్తూంటే పడివుండడంకన్నా దీన్ని నశింపజేస్తేనే మంచిది. వేణు చేతుల్లోఉండగా తన హృదయం ఎలా ఉరకలు వేసింది! అతని లాలనలో, ప్రేమలో, ముద్దుల్లో ఎంత మాధుర్యముంది! దానికోసం, ఆ మాధుర్యాన్ననుభవించడం కోసం తను ఏమైనా చేస్తుంది. చెయ్యాలి! తప్పదు!

(సశేషం)

---

# మాలతి తండ్రి

22—వ పేజీ తరువాయి

ఉంటుంది? మొదట్లో మీకే చెప్తాను మేష్టారూ! నాకు కావలసినవారు, బంధువులు, అధికంగా లేరు. మీరే దగ్గరుండి నడిపించాలి." అన్నాడు రంగభాష్యం.

ఇలా చెప్పిన మర్నాడే ఉత్సాహం అంతా అణగారిపోయి ముఖాన్ని వేలేసుకుని వచ్చాడు. అతని చూసి నేను నిర్ఘాంతపోయాను.

"ఏమిటీ సమాచారం! అదోమాదిరిగా ఉన్నావే!" అని అడిగాను.

"ఆరోజు నాటక రంగస్థలంపై చూశామే, మేష్టారూ! ఆ ప్రబుద్ధుడు విడవకుండా మాలతిని చుట్టుతున్నాడు! నాకు కొంచెం కూడా నచ్చలేదు" అన్నాడు రంగభాష్యం.

"నీకు ఇష్టంలేదు అంటే ఏం చేయడం? ఆమె కన్నెపిల్ల, అదే కాకుండా చదువుకున్నపిల్ల. సర్వ స్వతంత్రంగా జీవిస్తున్న వనిత. ఆమె మీద నీ బాధ్యతని స్థాపించుకోలేక పోయావా? ఆమెకి నిన్ను పెళ్లి చేసుకోవటం ఇష్టమా లేదా అని ఖరాఖండిగా అడిగెయ్యి! మూసి మూసి పెట్టడంలో ఏం ప్రయోజనం? 'మాట్లాడతావా, చస్తావా' అనే సామెత వినలేదా? నోరుండేవారే ఈకాలంలో జయించుకురాగలరు" అన్నాను.

"నిజమేను. ఉంది, లేదు అని మాలతిని అడిగేస్తాను" అన్నాడు రంగభాష్యం. కానీ అలా అడగడానికి లేశంలో అతని ధైర్యం రాలేదు. వాయిదా వేస్తూనే కాలం గడిపాడు. కానీ అదే సమయంలో వేదన అనుభవించి అవస్థపడుతున్నాడు. అతనిమీద కోపగించుకోవడమో, అనుతాపపడడమో, నాకు తెలియలేదు.

ఒకరోజు రంగభాష్యం భీతికరమైన ముఖంతో నా గదికి హఠాత్తుగా వచ్చి చేరాడు.

"మేష్టారూ! నాకు ఒక పెద్ద అపాయం రాబోతోంది. మీరే సహాయం చేసి ఎలాగైనా కాపాడాలి" అన్నాడు.

అతనికి ఏదైనా మతి స్థిరత్వం తప్పిందో అని నాకు అనుమానం వేసింది. అతని ముఖం పిశాచం పట్టినట్లుండింది. మాటల్లో తొందర, భయం, కన్పడింది. కొంచెం అనునయంగానే "విషయం ఏమిటి చెప్పు! నావల్ల వీలయితే నీకు తప్పకుండా సహాయం చేస్తాను!" అన్నాను.

"ఎవరో ఒకడు నన్ను అస్తమానం వెంటాడుతున్నాడు. నన్ను చంపటానికో, మరి ఏ ఉద్దేశంతోనో తెలియటం లేదు. నేనుండే గది వాకిట్లో నిలుచుని లోపలికి చూస్తూ నిలుచుంటాడు. ఎవరో చూద్దామని దగ్గర కెళ్లితే మాయం అయిపోతున్నాడు. నా గదికి వెళ్లటానికే భయంగా ఉంది. మీతోనే కొన్నాళ్లు ఉండనా?" అని అడిగాడు.

"భేషుగ్గా ఉండొచ్చు! నీ భయం ఉత్తుత్తి భయంగా ఉండొచ్చు కదా? ఎవరో నిన్ను వెంటాడుతున్నారని నువ్వు అనుకోవటం ఒట్టి భ్రమగా ఉండొచ్చుగదా? ఇలాంటి భ్రమ ఒక్కొక్కసారి మంచి జ్ఞానులకి కలగడం ఉంది. సమీపంలోని ఒక పెద్ద మనిషిని గురించి విన్నాను. అతను పరిశోధనలో గట్టివారని ప్రసిద్ధి నొందారు. కాని ప్రపంచం అంతా తన పేరు చెడపడానికి దురాలోచన చేస్తున్నట్లుగా అతనికి భ్రమ. ఇద్దరు తమలో తాము మాట్లాడుకుంటుంటే చూసి వెంటనే 'చూశావా! వారు నన్ను గురించే ఏదో నిందించుకొంటున్నారు! వారిమీద వ్యాజ్యం వేయాలి.' అని చెబుతూ ఉంటారుట. అలాగే నీవు కూడా అవకూడదు......"

ఇలా నేను చెప్తుతూ ఉండగానే, రంగభాష్యం, నాచేయి పట్టుకుని లాక్కెళ్లి, ఆ గది యొక్క కిటికీ ద్వారా బయటికి చూడమని ఆదేశించాడు. అతను చూపించినచోట, వీధి దీపం వెలుతురు పడని ఒక స్తంభం చాటున, ఎవరో ఒక మనిషి నిలుచోటం తెలిసింది.

"ఎవరో ఒక మనిషి సందేహాస్పదంగా, చాటుగా నిలుచున్నాడు. అందువల్ల ఏమిటి? కాకి కూర్చుండగా తాటిపండు పడ్డ కథలాగా ఉండొచ్చు కదా?" అన్నాను.

కొన్నాళ్లయ్యాక మాలతి నటించిన నాటకాన్ని వ్రాసిన దినకరుని నేను సంధించడం తటస్థించింది. అతనే నాతో సంభాషణ మొదలుపెట్టాడు.

"మీతో ఒకరు నాటకానికి వచ్చారే, అతని పేరేమిటి?" అని అడిగాడు.

"రంగభాష్యం" అని చెప్పాను.

"అది అతని నిజమైన పేరుకాదు!" అని చెప్పి నన్ను నిర్ఘాంతపోయేట్లు చేశాడు.

"ఎందువల్ల అంటున్నారు?" అన్నాను.

అతనిపై అచంచలమైన ప్రేమ కలదని అతను నమ్మటంలేదని తెలిసింది. ఆమె మనస్సులో అనలే ఒక శంక ఉన్నది. ఆ శంకను బలపరచి అతన్ని నిరాకరించటానికి ఈ పిత దురదృష్టం చాలు కదా ? "అంతా విధియొక్క విలాసం" అని విధి మీద భారం మోపి, రంగభాష్యం చెప్పినదానికి ఒప్పుకున్నాను. పాపం ! అత సనుభవించిన వేదనను నేను సహించలేకపోయాను. కాలం, దైవం మాత్రం అతని కష్టాలను పోగొట్టి, శాంతిని ప్రసాదించాలి.

## 8

రంగభాష్యం బెంగుళూరు వెళ్ళాక, చాలామార్లు మాలతి నాతో టెలిఫోనులో మాట్లాడి అతని కబురేమైనా తెలిసిందా అని అడిగింది. నేనూ అతని కిచ్చిన వాగ్దానం తలుచుకుని "తెలీదు" అని చెప్పుతూ వచ్చాను. ఒకరోజు నన్ను నేరుగా కలుసుకోవాలని కోరింది. నా బ్రహ్మచారి నివాసానికి ఆమెను రమ్మనడం ఇష్టంలేక ఆమె ఉండే స్థలానికే, నేను వెళ్ళాను. అప్పుడే ఆమె మనస్సులోని ఒక భాగాన్ని నేను తెలుసుకోగలిగాను. రంగభాష్యంపై ఆమె నిజమైన ప్రేమ కలిగియుండటంలో సందేహంలేదు. నాటక కథను వ్రాసిన దివాకర్‌ని ద్వేషిస్తోంది అనటంలో ఆశ్చర్యంలేదు. "నా తండ్రి చనిపోయేముందు నాకో పని ఇచ్చి పోయారు. ఆ కర్తవ్యం నెరవేర్చటం కోసరమే వేచియున్నాను. అంతలోగా మీ స్నేహితుడు ఏం తలుచుకున్నారో ఏమో తెలియదు. కబురు చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయారు. ఈ పోకిరీ దివకర్ అతనిదగ్గర ఏమైనా అబద్ధాలు చెప్పాడేమో అని కూడా సందేహిస్తున్నాను. ఇలాగంతా ప్రపంచంలో దగాకోర్లుంటారు. వారి మాటల్ని నమ్మవచ్చా ! ఇలా మీ స్నేహితుడు చేశారే ? ఇక నా బ్రతుకు అధోగతే ! నేను ఒక దురదృష్టవంతురాలను !" అని మాలతి చెప్పి బొటబొటమని కన్నీరు కార్చింది.

ఆమె దుఃఖాన్ని పోగొట్టే శక్తి నా దగ్గర ఉంది. కానీ దాన్ని వెంటనే ఉపయోగించటం నా కిష్టంలేదు. ఇంకా ఆమె మనస్సుని బాగా తెలుసుకోవాలని అనుకున్నాను. రంగభాష్యం పూర్వకథ తెలిశాక కూడా ఇదే మనోభావం ఆమె కుంటుందా లేదా అని ఎవరు చూచారు ? దాన్ని గురించి వెంటనే చెప్పి పరీక్షించటానికి నేను ఇష్టపడలేదు. కొంచెం వేచి ఉందా మనుకున్నాను. అయినా దివకర్ గురించి మాత్రం విచారించాను.

"అతను నా తల్లి మూలంగా దూరపు బంధువు అవుతాడు. ఆ బంధుత్వంవల్ల నన్ను బాధ పెట్టుతున్నాడు. నా దగ్గర కొంచెం డబ్బుంది అని నమ్మి దాన్నపహరించటానికని చూస్తున్నాడు. అయినా డబ్బు వాడికాదని అతనికి తెలియదు. చెప్పినా వినడు. ఒకరోజు బాగా తిట్టి పాఠం నేర్పిస్తాను. ఆ తర్వాత ఈ ప్రక్కకే రాడు" అంది.

దివకరుడంటే మాలతికి అసహ్యం అనే దాంట్లో ఆవగింజంత కూడా సంశయంలేదు. ఇది ఒకరకంగా నాకు తృప్తి, మనశ్శాంతి, నిచ్చింది.

మరోరోజు ఆ కిరాతకుడు దివకరుడు నన్ను వెతుక్కుంటూ వచ్చాడు. రంగభాష్యం గురించి అడిగాడు. "కబురేం తెలియదు" అన్నాను.

"అదేమిటి హఠాత్తుగా మాయమైపోయాడు ? కారణం ఏమిటి తెలుసా ?" అని అడిగాడు.

"తెలీద" న్నాను.

"నాకు తెలుసు" అని చెప్పి, రంగభాష్యం చూపించిన లాంటి పత్రిక ముక్కే చూపించాడు.

"ఇందువల్లే ఆ మొనగాడు పారిపోయుండాలి!" అన్నాడు.

ఒక వ్యక్తియొక్క స్వంత జీవితాన్ని గురించి వ్రాసేదే వ్యాపకంగా పెట్టుకున్న చెత్త పత్రికల గురించి నేను గట్టిగా తిట్టాను.

"అదంతా ఉండొచ్చు. కాని ఇది అతని తలకి మంచి టోపీ అనటంలో సందేహంలేదు. అందుకే మాలతితో కబురేనా చెప్పకుండా, విలాసమేనా తెలుపకుండా, ఈ వూరుని విడిచి పారిపోయాడు" అన్నాడు దివకర్.

---

ఒక పాలవ్యాపారి చనిపోయే ముందు కొడుకులందరినీ పిల్చాడు:

"ఇక ఈ లోకం వదిలి పోతున్నాను. నేనుమీకువదిలినఆస్తితో ఎలాగో నెట్టుకురాగలుగుతారనుకోండి! అయినా, పాలవ్యాపారం చేసేప్పుడుమాత్రం ఒక విషయం గుర్తుంచుకోండి—పాలు నీటితో నే చేస్తారనుకోకండి, ఆవులు కూడా అవసరం!"

---

దివకర్‌ని కొంచెం పరీక్షించాలని "అలా అయితే మాలతి విషయంలో మీకు పోటీ తగ్గిందని చెప్పండి" అన్నాను.

"అయినా స్త్రీల విషయమే విచిత్రమైనది. ఇంకా ఆ దగాకోరుమీదే ఆమె వ్యామోహం కలిగియుంది. అత నెక్కడికి వెళ్ళాడు అని నన్ను విచారించమంటూంది. చాలా బాగుందికదూ ! అయినా ఇంకా ఈ పత్రిక విషయం ఆమెకు తెలియదు. ఇవాళే చెప్పేస్తాను" అన్నాడు.

"ఇలాంటి హెచ్చరిక ఈ పత్రికలో రాసిందెవరు ? మీరేనా ?" అని అడిగాను.

"నేను కాదు. నాలాగే రంగభాష్యం మోసపు పనులు బయటపెట్టడంలో శ్రద్ధ ఉన్నవారు ఇంకెవరో ఉండిఉండాలి. అయినా ఇందులోని విషయం నిజం అనడంలో సందేహంలేదు. నాకు బాగా తెలుసు. మీకు ముందే చెప్పానుగా ? ఉన్న కొంచెం సందేహం కూడా అతను పారిపోవటంతో తీరిపోయింది !" అన్నాడు.

"అలా అయితే మాలతితో దీన్ని గురించి చెప్పి తీరతారా ?" అని అడిగాను.

"ఇప్పుడే నేరుగా ఆమె ఇంటికి వెళ్తున్నాను !" అన్నాడు దివకర్.

అతను మాలతిని చూస్తే దాని ఫలితం ఏమవుతుందో అని నేను ఆతృతతో ఉన్నాను.

## 9

మర్నాడు మాలతి నన్ను వెదుక్కుంటూ నా గదికి వచ్చింది. "మీ స్నేహితుడిని ఎలాగైనా వెంటనే కనుక్కోవాలి. ముఖ్యమైన పని ఒకటి ఉంది. పత్రికలో అడ్వర్టయిజ్ చేసి చూద్దామా ?" అంది.

"పత్రికల్లో ప్రకటన వేసినందున ప్రయోజనం ఏమీ ఉండబోదు. నేనే వేరే విధంగా వెతుకుతాను. కానీ అంత ముఖ్యమైన విషయం ఏమిటి? నాకు తెలుపకూడదా ?" అని అడిగాను.

"మీకు తెలియవలసిందే ! లేకపోతే అతన్ని వెదకటంలో మీరు నాకు సహాయం చేయరు" అంది మాలతి.

మాలతి చెప్పినదాన్నిబట్టి నిన్న నేరుగా దివకర్ నా దగ్గరనుంచి మాలతిని చూట్టానికి వెళ్ళి కలుసుకొని, పత్రిక ముక్కని చూపించాడుట. తప్పుడు పనులకు రెండు సంవత్సరములు కారాగృహంలో ఉన్నాడని ఈ పత్రికవల్ల బయట పడ్డంతో రంగభాష్యం పారిపోయాడని చెప్పాడు.

అయినా ఇందువల్ల అతను ఎదురుచూసినది జరుగలేదు. అయినా దానికి వ్యతిరేకంగా జరిగింది.

"ఆ వ్యాజ్యం గురించి మీకేం తెలుసు ? ఎలా తెలుసు ?" అని మాలతి అడిగింది.

"నువ్వు అడిగినందున చెప్తున్నాను. కలకత్తాలో మీ తండ్రి నడిపిన కంపెనీలోనే ఇతను ఉద్యోగం చేసాడు. ఆ కంపెనీలో పనిచేస్తూనే తప్పుడుపనులు చేసాడు. నువ్వు అప్పుడు కాన్వెంటు స్కూల్లో చదువుతున్నావు. నీకేమీ తెలియదు. మీ తండ్రి ఇతన్ని పూర్తిగా నమ్మి కంపెనీ బాధ్యతలన్నీ అప్పజెప్పారు. నమ్మినవారికి ద్రోహం చేసాడు. ఇతని కేసు కలకత్తాలో జరుగుతూ ఉండగా నేను యుదాలాపంగా కలకత్తాకు వచ్చాను. మీ నాన్నగారితో కోర్టుకు కూడా వెళ్ళాను. ఇతనికి రెండు సంవత్సరాలు కారాగృహవాసం వేసారు. శిక్ష ముగియగానే ఇక్కడికి వచ్చి పేరు మార్చుకుని కాలక్షేపం చేస్తూ వచ్చాడు. ఇప్పుడు చేస్తున్న ఉద్యోగంలో ఏమేమి మోసపు పనులు చేస్తున్నాడో దేముడికే ఎరుక. ఈ ప్రకటన చూసి అతను మాయమవడంతో అతని యోగ్యత తెలీటంలేదా ?" అని దివకర్ రంగభాష్యం గూర్చి పుకార్లను వెళ్ళగక్కాడు.

అంతా వింటూన్న మాలతి అఖర్న "ఈ పత్రికలో ప్రకటన మీరే వేశారా ?" అని అడిగింది.

"అవును, నేనే వేసాను. నిజాన్ని సందేహం లేకుండా తెలిసికొనడానికని వేశాను. అందుకు ఫలం లభించింది. ఆ దగాకోరు వూరు విడచి డేరా ఎత్తేశాడు" అన్నాడు దివకర్.

"అయినా మీలాంటి నీచగుణం కలవార్ని చూసింది లేదూ, విన్నదీ లేదు." అంది మాలతి.

ఇది విన్న దినకర్ నిర్ఘాంతపోయాడు. మాలతి మాటలు అతనికి అర్థంకాలేదు. మాలతే విడమర్చి అర్థమయ్యేటట్టు చెప్పింది.

"ఏదో ఒకతను దురదృష్టంవల్ల కష్టాలపాలవ వచ్చు. అవంతా మర్చి క్రొత్త జీవితం నడపటానికి ప్రయత్నించవచ్చు. ఇలాంటి నిర్భాగ్యుడు మనిషి పూర్వోత్తరాలను తెలుసుకుని పత్రికలో ప్రకటించటం అంత చండాలత్వం ఇంకేం ఉంటుంది? ఇంక మీ ముఖాన్ని కూడా చూడను. నన్ను చూడ్డానికి రాకండి!" అని ఖండితంగా చెప్పి దినకరుని పంపేసింది. దినకర్ కూడా స్త్రీల తెలివి తక్కువతనాన్ని, నీచగుణాల్ని ఒక గ్రంథం నిందించి వెళ్ళాడు.

ఆ తర్వాతే మాలతి నన్ను వెదక్కుంటూ వచ్చింది. "రంగభాష్యాన్ని వెంటనే చూడాలి, నావల్ల అతనికి జరిగిన కష్టానికి నేను క్షమార్పణ కోరుకోవాలి!" అంది.

"మీరు క్షమార్పణ కోరుకోవాలా? ఎందుకు" అన్నాను నేను.

"నావల్లే కదా దినకర్ అతనికి ఇలాంటి కష్టం కలిగించాడు? అతను వూరు వదిలే వెళ్ళిపోయేటట్లు అయిందే? ఇదికాకుండా ఇంకో ముఖ్యమైన కారణం కూడా ఉంది!" అని మాలతి చెప్పింది.

ఆ ముఖ్యమైన రెండో కారణం విన్నాక నా సందేహం తీరింది. బెంగుళూరుకి నేనే మాలతిని తీసుకు వెళ్ళదామని తీర్మానించుకున్నాను.

# 10

బెంగుళూరు మెయిలు వేగంగా వెళ్ళుతూంది. బయట గాలీ, వర్షం చినుకులు పడుతూండటం మూలాన అద్దాల కిటికీలు మూసేసి ఉన్నాయి. ఆ తలుపులమీద జలజలమని చినుకులు పడి బొట్టు బొట్టుగా నీరు కారుతూంది.

ఈ సమయంలో అసలు విషయం పాఠకులకు చెప్తాను.

రామానుజం కలకత్తాలో ఏ యజమాని దగ్గర పనిచేశాడో ఆ యజమానే మాలతి తండ్రి. రామానుజం జైలు కెళ్ళాక అతని కంపెనీ అనేక విధములయిన కష్టాలకి గురి అయి నష్టమయిపోయింది. దేశం స్వాతంత్ర్యం సంపాదించుకునే ముందు కలకత్తాలో జరిగిన భయంకర కల్లోలంలో అతని భవనం ఒకటి నిప్పంటుకుని పరశురామప్రీతి అయింది. దేశస్వాతంత్ర్యం తర్వాత కలకత్తాలో డాక్టరు పి. సి. ఘోష్ పాలనలో నల్లబజారు వ్యాపారం అడుగున బడిపోయింది.

ఇందువల్ల మాలతి తండ్రి నొప్పుల పాలయి మంచాన బడ్డారు. డాక్టర్లు పెదవి విరిచారు. చనిపోయే కాలంలో అతని మనస్సాక్షి అతన్ని బాధపెట్టింది. ముఖ్యంగా అతన్ని పూర్తిగా నమ్మి విశ్వాసంతో పనిచేసిన రామానుజంకి చేసిన అన్యాయం అతని హృదయంలో పెద్ద భారంగా ఉండింది. అతన్ని కనుక్కోవటానికి అతనివల్ల అయినంత వరకూ ప్రయత్నించారు. కానీ ఫలించలేదు. ఖైదులోంచి బయటికి రాగానే అతను వేరే పేరు పెట్టుకున్నాడు గదా! తన ప్రియ కుమార్తె మాలతిని పిలిచి విషయం చెప్పి "ఎలాగైనా రామానుజాన్ని వెదకి పట్టి, ఈ ఉత్తరం ఇచ్చెయ్యి" అని వప్పగించారు. తను రామానుజానికి చేసిన అన్యాయానికి పరిహారంగా పదివేల రూపాయలు కూడా ఇచ్చిపోయారు.

రంగభాష్య మనబడే రామానుజం ఉత్తరం చదివి, కొంతసేపు ఆలోచిస్తూ ఉండిపోయాడు. తర్వాత నన్ను చూసి,

"మేష్టారూ! ఆ పుణ్యాత్ముడు నన్ను ఇన్ని ఇక్కట్ల పాలుచేసి పదివేల రూపాయలతో తుడిచేసుకుందామని చూస్తున్నారు! ఇదుగో తీసుకోండి! ఈ డబ్బుని ఆతని ముద్దులపట్టికే ఇవ్వండి" అని నిశ్చయంగా చెప్పేడు.

అప్పుడు మాలతి తను ఆడది అన్నది చూపేసింది. బొటబొటా కన్నీరు కార్చి ఏడ్చింది. దాన్ని చూసిన రామానుజం లేచి ఆమె దగ్గరగా వచ్చాడు. దగ్గరకి వచ్చి ఇది చెయ్యాలి అని తెలీక అతనూ ఏడ్వ నారంభించాడు.

నా రిద్దరూ ఒకర్నొకరు ఓదార్చుకోనీ అని నేను బయటికి వెళ్ళి చూచాను.

"మేష్టారూ! మేష్టారూ! ఒక్కసారి ఉండండి" అన్నాడు రామానుజం.

నేను ఆగాను.

కన్నులను తుడుచుకుని "చెప్పేది పూర్తిగా చెప్పకుండానే ఏడుస్తే నేనేం చేస్తాను. ఈమె తండ్రి నాకు చేసిన అపకారానికి పరిహారం చెల్లించాలంటే దానికి వేరే దారి ఉంది. వెలలేని సంపదయిన అతని కుమార్తెను నాకు ఇచ్చి పెండ్లి చేయాలి! దానికి సమ్మతమా అని ఆమెని అడగండి" అన్నాడు రామానుజం.

మాలతి కళ్ళు తడుచుకుని "అదెలా కుదురుతుంది? స్వతంత్ర భారతదేశంలో స్త్రీలకి స్వతంత్రము లేదా ......?" అంది.

"అలా అయితే వ్యర్థంగా నన్ను వెదకటం ఎందుకు? ఈ డబ్బెవరికి కావాలి? దీన్ని తీసుకుని వెళ్ళమని చెప్పండి" అన్నాడు రామానుజం.

"చెప్పేది పూర్తిగా వినక ఎందు కతను అవసర పడుతున్నారు? నేను నా స్వంత ఇష్టంతో స్వతంత్రంగా ఇతనికి నన్ను అర్పించుకున్నాను. నా తండ్రి ఎలా నన్ను ఇవ్వగలరు?" అంది మాలతి.

వాళ్ళని వదిలి బయటికి వెళ్ళటానికి అదే సమయమని నేను బయటికి మెల్లగా జారాను.

ఒక నెలకి ముందర రామానుజ దంపతులను చూశాను. చాలా విషయాల్ని గురించి మాట్లాడుకుంటూ దినకర్ గూర్చి కూడా మాటలు వచ్చాయి. అతన్ని ఇద్దరూ నిందించటం నేను సహించలేక పోయాను.

"ఎందుకని ఆ నిర్భాగ్యుడ్ని తిట్టుకుంటారు? అతను పత్రికలో అనామధేయ ఉత్తరం వ్రాసినందువలననే కదా మీరు ఇవాళ ఇంత సంతోషంగా ఉన్నారు?" అన్నాను.

"అనామధేయ ఉత్తరం అతనా వ్రాసింది? అందంగా ఉంది" అంది మాలతి.

హఠాత్తుగా నా మనస్సులో ఒక భీతి కల్గింది. ఒకవేళ నేను ఆ ఉత్తరం వ్రాశానని వీరు సందేహపడ్డం లేదుకదా?

"లేకపోతే ఎవరు వ్రాసారు? వేరే ఎవర్నైనా సందేహిస్తున్నారా? చెప్పండి!" అని అడిగాను.

"సందేహం లేదండీ! ఎవరు వ్రాశారన్నది నాకు నిశ్చయంగా తెలుసు" అంది మాలతి.

ఇంకా ఎక్కువ భీతితో "ఎవరు వ్రాసారు! నీ కది నిశ్చయంగా ఎలా తెలుసు" అని ప్రశ్నించాను నేను.

"నేనే వ్రాసాను. అది నాకు నిశ్చయంగా తెలియకుండా ఎలా ఉంటుంది?" అంది మాలతి.

ఈ స్వతంత్ర భారతదేశంలో నవీన యువతులు ఏమిటి చేస్తారు? ఏమిటి చెయ్యరు అన్నది ఎవరు నిశ్చయంగా చెప్పగలరు? అయిపోయింది.



చిత్రకారిణి : పి. శారదా, మదరాసు.